ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 251 | పేజీలు: 4 | వెల: రూ.3/- మంగళవారం 17 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## నేడు లోక్‌సభ ముందుకు
# జమిలి బిల్లు

### సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి
### అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం



**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం):** దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు ..మిగతా 2లో



# బీఏసీ లేకుండానే 2 బిల్లులు

- ఎన్ని రోజులు సభ నడుపుతారో స్పష్టతలేదు
- సభ కనీసం 15 రోజులు నడపాలి
- అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై హరీశ్‌రావు మండిపాటు
- శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాలు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన
- సభా మర్యాదలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- ఆవేదన వ్యక్తం చేసిన శాసనసభ స్పీకర్
- సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదు
- బీఆర్ఎస్ తీరును ఖండించిన మంత్రులు
- ఎలాంటి నిర్ణయాలు లేకుండానే ముగిసిన బీఏసీ సమావేశం
- 21 వరకు అసెంబ్లీ సమావేశాలు
- బీఏసీలో శాసనసభ స్పీకర్ నిర్ణయం
- బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్

**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం):** హరీశ్ రావు ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. బీఏసీ లేకుండానే 2 బిల్లులు ప్రవేశపెట్టి, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని, కనీసం బీఏసీ మీటింగ్?లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 3, 4 రోజులు సభ నడుపుతామని చెబుతోందని ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు. తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్‌లో నిలదీశామని హరీశ్‌రావు తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లట్లేదా అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్‌రావు తెలిపారు. అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే ..మిగతా 2లో

# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

### 31 లక్షల మందికి ప్రయోజనం.. శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన

**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం):** ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉ ండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ..మిగతా 2లో





# లగచర్ల రైతులకు న్యాయం జరిగే దాకా పోరాడతాం

### అధైర్యపడొద్దు: కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం):** తెలంగాణ అసెంబ్లీలో అరాచక, దుర్మార్గమైన ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. భూములు ఇవ్వని పాపానికి దళిత, బలహీనవర్గాల రైతులను జైల్లో పెట్టారని మండిపడ్డారు. భూములు ఇవ్వమన్న రైతులపై కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై శాసన సభలో చర్చించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో అసెంబ్లీని నేటికి వాయిదా వేశారు. దీంతో శాసనసభ లోపలికి వెళ్లే దారిలో కూర్చుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. గిరిజన రైతులకు సంకెళ్లా.. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. లగచర్ల అంశంపై చర్చించరట కానీ.. పర్యాటకంపై చర్చిస్తామంటున్నారని మండిపడ్డారు. లగచర్ల రైతులు ముగ్గురు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఓ రైతుకు గుండెపోటు వస్తే బేడీలతో ట్రీట్‌మెంట్ చేయించారని పేర్కొన్నారు. కొడంగల్ ..మిగతా 2లో

## కేటీఆర్ అరెస్టుపై
# నేనేమీ చెప్పలేను

- ఈ-కార్ రేసు వ్యవహారంలో చట్ట ప్రకారమే దర్యాప్తు
- కేటీఆర్ అరెస్టుపై నేనేమీ చెప్పలేను
- చట్టం తన పని తాను చేస్తుంది: మంత్రి పొంగులేటి
- ఈ-కార్ రేసులో విచారణకు గవర్నర్ అనుమతి
- చట్ట ప్రకారం ఏసీబీ దర్యాప్తు కొనసాగిస్తుందన్న మంత్రి
- కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చ

2

# తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సోమవారం ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఉదయం, సాయంత్రం రెండు విడతల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయి. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జరగనుంది.

ఇంటర్ మొదటి సంవత్సరం.. 05-03-2025 - సెకండ్ లాంగ్వేజ్ ..మిగతా 2లో

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

### ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు

2





## అన్ని మతాల వారి ప్రత్యేక పండగలకు బట్టలు పంపిణీ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది

### క్రిస్టియన్ మతస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటా
### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి,డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా అన్ని మతాల వారికి ప్రత్యేక పండుగలకు బట్టలు పంపిణీ చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలో క్రిస్మస్ సందర్భం బిఆర్ఎస్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు డేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్,ఫాస్టర్ ఐజాక్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం నియోజక వర్గంలోని ఫాస్టర్లకు ఎమ్మెల్యే సొంత నిధులతో బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని మతాల, అన్ని కులాలకు వారి ప్రత్యేక పండగలకు బట్టలు పంపిణీ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుదన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్మస్ వేడుకలకు పాస్టర్లకు బట్టల పంపిణీ చేయడంలేదని ఇలాంటి దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఉండడం మన దురదృష్టకరమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని క్రిస్టియన్ మతస్తులకు తామెప్పుడు అండగా నిలబడతామని ఎల్లవేళలా ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తాము అండగా నిలబడతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం పాస్టర్ ఐజాక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం స్థానికంగా ఎమ్మెల్యే కృష్ణారావు క్రిస్టియన్ వేడుకలకు మరియు ప్రజలందరికీ అండగా నిలబడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించే నాయకుడికి ప్రజల అభిమానం ఎప్పటికీ ఉంటుందని పాస్టర్ ఐజాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పండల సతీష్ గౌడ్, సబిహా గౌసుద్దీన్, శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, శ్రీహరి మహేశ్వరి, రోజా రంగారావు, మాజీ కార్పొరేటర్, తూము శ్రావణ్ కుమార్, సతీష్ రావు మరియు రేవరన్. పరలోక నేస్తం పి. ఐజాక్, ఫాస్టర్లు డానియల్, డేవిడ్, సువార్తమ్మ, రాజు, స్వామి, విజయపాల్, జాన్ పాల్, లాల్ బాబు, దేవదానం, సాంసన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణించాలి

### డిపిఎల్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన
### కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.ఆర్.విజయ్ కుమార్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.ఆర్.విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ధరూర్ మండల కేంద్రంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన డిపిఎల్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని, రెండింటినీ సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడాకారులకు తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ శ్రీహర్ష, డి.రాజు, గోవింద్, సురేష్, షాకీర్ నాషద్, రవి, గణేష్,రాజు, రవి, నాగరాజు, రవి, అబ్రాహాము, సంజీవ్, రాములు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## లగచర్ల రైతులకు న్యాయం జరిగే దాకా పోరాడతాం

మొదటి పేజీ తరువాయి...

నీ జాగీరా.. రైతుల భూములు గుంజుకుంటారా అని మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు చేసినా రైతుల తరపున పోరాడతామని స్పష్టం చేశారు. ఆదానీతో రేవంత్ దోస్తీని నిలదీయాలని టీషర్టులతో వస్తే లోనికి వెళ్లనీయలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతుల అంశంపై చర్చించాలని పట్టుబట్టినా చర్చ పెట్టలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు. న్యాయం జరిగేదాకా పోరాడుతామని.. లగచర్ల రైతులు అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. ఫార్మాసిటీకి 14 వేల ఎకరాలను సేకరించి పెడితే కాంగ్రెస్ ప్రభుత్వమే వద్దన్నదని తెలిపారు. రైతులకు రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి రూపాయి తెచ్చింది లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రశ్నించినా, సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినా జైలుకు పంపిస్తామని రేవంత్ రెడ్డి బెదిరింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది అరాచక ప్రభుత్వమా? ప్రజాస్వామ్య ప్రభుత్వమా అని కేటీఆర్ నిలదీశారు. రాజ్యాంగేతర శక్తిగా రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి...

పేపర్-1 07-03-2025 - ఇంగ్లిష్ పేపర్-1 11-03-2025 - గణితం పేపర్-1ఏబీ బోటనీ పేపర్-1బీ పొలిటికల్ సైన్స్ పేపర్-1 13-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-1బీ హిస్టరీ పేపర్-1 17-03-2025 - ఫిజిక్స్ పేపర్-1బీ ఎకనామిక్స్ పేపర్-1 19-03-2025 - కెమిస్ట్రీ పేపర్-1బీ కామర్స్ పేపర్-1 21-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-1 (బైపీసీ విద్యార్థులకు) 24-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1బీ జాగ్రఫీ పేపర్-1.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం. 06-03-2025 - సెంకడ్ లాంగ్వేజ్ పేపర్-2 10-03-2025 - ఇంగ్లిష్ పేపర్-2 12-03-2025 - గణితం పేపర్-2ఏబీ బోటనీ పేపర్-2బీ పొలిటికల్ సైన్స్ పేపర్-2 15-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-2బీ హిస్టరీ పేపర్-2 18-03-2025 - ఫిజిక్స్ పేపర్-2బీ ఎకనామిక్స్ పేపర్-2 20-03-2025 - కెమిస్ట్రీ పేపర్-2బీ కామర్స్ పేపర్-2 22-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-2 (బైపీసీ విద్యార్థులకు) 25-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2బీ జాగ్రఫీ పేపర్-2.

# బీఏసీ లేకుండానే 2 బిల్లులు

మొదటి పేజీ తరువాయి...

బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహారించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్? ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్టుపై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్లు మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్‌లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్‌లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు. సభలో మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్? సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్?కు స్పీకర్? ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్?కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్? సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో బీఆర్ఎస్? నేతల తీరును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్? బాబులు ఖండించారు. పర్యాటక అంశంపై మంత్రి మాట్లాడుతుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదని ఆక్షేపించారు. సభా మర్యాదకు భంగం కలిగించడం సరికాదని భట్టి విక్రమార్క హితవుపలికారు. సభాపతిపై విపక్ష సభ్యులకు గౌరవం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు శాసనసభలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించడాన్ని మంత్రి శ్రీధర్?బాబు తప్పుపట్టారు. సభా సంప్రదాయాలను విపక్షాలు గౌరవించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్? ఆదేశాలను సభ్యులు పక్కనపెట్టడం సరికాదన్నారు. విపక్షాలు లేవనెత్తిన ప్రతి అంశంలో ప్రభుత్వం జవాబిస్తుందన్నారు. బీఏసీ భేటీలో విపక్షాలు అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. విపక్షసభ్యులు సభా సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.


# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి...

ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉందేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అనగోనే శ్రీకాంత్ గౌడ్ రెండవసారి నియామకం

శంషాబాద్,డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అనగోనే శ్రీకాంత్ గౌడ్ నియమితులయ్యారు. గతం పాలకమండలిలో సభ్యుడుగా ఉన్న శ్రీకాంత్ గౌడ్ ను ప్రభుత్వం రెండవసారి డైరెక్టర్గా నియమించింది. కృషి పట్టుదల. క్రమశిక్షణతో పని చేస్తూన్న శ్రీకాంత్ గౌడ్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మంచి గుర్తింపు ఉన్నది. మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట గతంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి చురుకుగా వ్యవహరించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సన్నిహితంగా మెలుగుతూ అంచలంచలుగా ఎదుగుతూ వస్తున్నాడు. ఇటీవల ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరడంతో శ్రీకాంత్ గౌడ్ కూడా ఆయనతోపాటు పార్టీ మారారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నూతనంగా నియమించిన నార్సింగి మార్కెట్ కమిటీ పాలకవర్గంలో ఆయన వరుసగా రెండవసారి స్థానం దక్కించుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అండదండలతో డైరెక్టర్ గా నియమితులైన ఆయన ఇటీవల పదవి ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను లబ్ధిదారులకు



చేరవేయడంలో తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా శంషాబాద్ మండలంలోని రైతులకు మేలు చేకూరే విధంగా కృషి చేస్తానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. రెండవసారి నియమితులు కావడానికి తనకు సహకరించిన ప్రతి నాయకుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

మొదటి పేజీ తరువాయి...

జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.





## నేడు శంషాబాద్‌లో మెగా సిపిఆర్ శిబిరం

### సిపిఆర్ నేర్చు కొండి.... ప్రాణాన్ని కాపాడండి
### డాక్టర్ హనుమంత రెడ్డి. డాక్టర్ మేథిని రెడ్డి

శంషాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం )జనత హృదయాలయ ఫౌండేషన్ ద్వారా మంగళవారం శంషాబాద్ లో మెగా సిపిఆర్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకుడు కేర్ ఆస్పత్రి సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి. డెర్మలాజిస్ట్. కాస్మటాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి మేథిని రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో గుండెపోటు మరణాలు ఉండకూడదు అనే సదుద్దేశంతో గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే ప్రథమ చికిత్స చేసేందుకు వీలుగా సిపిఆర్ అవగాహన శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్ లో మంగళవారం ఉదయం నుండి ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు పదవ తరగతి విద్యార్థులతో పాటు సామాన్య ప్రజలకు దీనిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఐదు గంటల వరకు ఇంటర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. సిపిఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించడం జరుగుతుందని హనుమంతరెడ్డి తెలియజేశారు.ఈ మెగా శిబిరాన్ని సీనియర్ మాజీ ఐఏఎస్ ఆఫీసర్ డాక్టర్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరేడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహీర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురు గాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

# ఐఐఆర్ఆర్ 60వ వ్యవస్థాపక దినోత్సవం



ఐఐఆర్ఆర్ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న శాస్త్ర వేత్తలు







ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందచేసిన డాక్టర్ ఆర్ ఎం సుందరం, తదితరులు

బుద్వేల్, డిసెంబరు 16(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) 60వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ ఎం సుందరం ఆద్వర్యంలో నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవంలో ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ త్రిలోచన్ మహపాత్ర పాల్గొని డాక్టర్ ఎస్పీఎస్ శాస్త్రీ మెమోరియల్ లెక్చర్ ను అందజేశారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయం రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు అభినందనీయులు అన్నారు. వరి శాస్త్రవేత్తలు కనుగొన్న అనేక రకాల విత్తనాలు నేడు భారత దేశ వ్యాప్తంగా వాడుకలో ఉన్నాయన్నారు. రైతాంగానికి మేలు చేసే విదంగా మరిన్ని పరిశోధనలు రావాలన్నారు. ఐఐఆర్ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి లో చేస్తున్న కృషి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య. ఎస్ బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్, ఐసీఏఆర్ కు చెందిన సీడ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డి.కె యాదవ, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ అర్ కె మధుర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్ లో చేపడుతున్న పరిశోధనలకు సంబందించిన పలు పబ్లికేషన్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ కు చెందిన డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఐఐఆర్ఆర్‌కు చెందిన కె. మల్లికార్జునుడు కు బెస్ట్ వర్కర్ అవార్డు :**

ఐఐఆర్ఆర్‌లో అసిస్టెంట్ గా పనిచేస్తున్న కె.మల్లికార్జునుడు కు బెస్ట్ వర్కర్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఆయన ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అం దుకున్నారు.



## భూపాల్ నగర్ వద్ద వెల్ఫేర్ క్యాంపు స్కీంను ప్రజలు సద్వినియోగించుకోవాలి

### కే.చెన్నయ్య,సలీంలు

రాజేంద్రనగర్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండల్ అత్తాపూర్ డివిజన్ లో జలాల్ బాబానగర్,భూపాల్ నగర్ వద్ద వెల్ఫేర్ క్యాంపు స్కీంను ప్రజలు సద్వినియోగించుకోవాలని భవన నిర్మాణ గ్రేటర్ ప్రెసిడెంట్ కే.చెన్నయ్య, మైనార్టీ ప్రెసిడెంట్ సలీంలు అన్నారు.ఇందులో పలు సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు.అందులో భాగంగా లేబర్ కార్డు,ఓటర్ ఐడి కార్డ్,ఆధార్ కార్డ్ అప్డేట్,ఈశాన్ కార్డ్,ఏబీహెచ్ హెల్త్ కార్డు,మ్యారేజ్ సర్టిఫికెట్,షాది ముబారక్,ఇన్కమ్ సర్టిఫికెట్,పింఛన్ స్కీం,స్టేట్ పోస్ట్ మాట్రిక్స్ స్కాలర్షిప్ తదితరాలను నమోదు చేసుకోవచ్చున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఈ అవకాశాన్ని కల్పిస్తుందని వివరించారు.అన్ని సర్టిఫికేట్లను పొందాలని సూచించారు.

## నిర్మాణాలను కూల్చివేసిన ఘటనలో జమాలి బ్రదర్స్ సహా 20 మంది అరెస్ట్





రాజేంద్రనగర్,డిసెంబర్16(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద వివాదాస్పద స్థలంలో ప్రత్యర్థులు నిర్మాణాలను కూల్చివేయడం ఉద్రిక్తతకు దారి తీసింది.బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు ప్రధాన నిందితులైన జమాలి బ్రదర్స్ సహా మొత్తం 20 నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.మరోవైపు కూల్చివేతకు ఉపయోగించిన జేసీబీలను సైతం పోలీసులు సీజ్ చేశారు.కలకలం సృష్టించిన ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్,బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఆదివారం చోటుచేసుకుంది.సీఐ బాలరాజు కథనం ప్రకారం..శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్,బెంగళూరు జాతీయ రహదారి పక్కన సర్వేనెంబర్ 204 లోని కోట్లాది రూపాయల విలువ చేసే భూమికి సంబంధించి ఉస్మాన్ షాదీ కుటుంభానికి జమాలి బ్రదర్స్ కుటుంబానికి మధ్యన గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది.కోట్లాది రూపాయల విలువ చేసే భూమి తమదంటే తమదంటూ రెండు వర్గాలు న్యాయస్థానంలో పోరాటం సాగిస్తున్నాయి.అయితే ఉస్మాన్ షాదీ తమ భూమి వ్యవహారాలను అతని అల్లుడైన అబ్దుల్లా షాదీకి (కేర్ టేకర్ గా) అప్పగించాడు.దీంతో అబ్దుల్లా షాదీ ఇటీవల తమకు సంబంధించిన భూమిలో తాత్కాలిక నిర్మాణాలను చేపట్టి అద్దెకు ఇచ్చాడు.ఇదిలా ఉండగా ప్రత్యర్థి వర్గమైన జమాలి బ్రదర్స్ ఆదివారం ఉదయం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులను రంగంలోకి దింపి జేసీబీల సాయంతో అబ్దుల్లా షాది చేపట్టిన పలు నిర్మాణాలను కూల్చి వేయించారని సీఐ బాలరాజు వెల్లడించారు.దీంతో బాధిత కుటుంబం ఆర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.రంగంలోకి దిగిన పోలీసులు జమాలి బ్రదర్స్ సహా కూల్చివేతలకు పాల్పడ్డ దాదాపు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి కేసులు నమోదు చేసినట్లు సీఐ బాలరాజు వెల్లడించారు.అంతేకాకుండా కూల్చివేతలకు ఉపయోగించిన జేసీబీలను సైతం సీజ్ చేసినట్లు తెలిపారు.



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్, బి జె పి నాయకులు

## సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి


### మాజీ మంత్రి ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి

### బీజేపీ, కాంగ్రెస్‌లతో ప్రజలు విసిగిపోయారు

రాజేంద్రనగర్,డిసెంబర్16(ప్రభాత ఉదయం): ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో, కేంద్రంలో బీజేపీ పాలనతో విసిగిపోయారని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు.కాంగ్రెస్ రాష్ట్రంలో అరాచక పాలనను సాగిస్తుందని ఎద్దేవా చేశారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ కు చెందిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మాజీమంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగైందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్లిందన్నారు.పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మా కంటికి రెప్పలా మా కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని, ఇప్పుడున్న ప్రభుత్వం కనీసం రైతు బంధు ఇవ్వడానికి కూడా ముందుకు రావడం లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ,మాజీ కౌన్సిలర్ భగవాన్ దాస్,రత్నం ఉప్పల్,శ్రీను,కార్తీక్ ముదిరాజ్,ఆనంద్,లక్ష్మణ్,సంతోష్,విజయ్,నజీబ్,ఫెరోజ్,రాజు,లోకేష్,రిషి,వేదాంత,వినోద్ వీరితో పాటు సబితా ఇంద్రారెడ్డికి ఆకర్షితులై మహిళలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## బుద్వేల్ రైల్వే స్టేషన్ కూడలిలో బస్సులు నిలపాలి

### చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి



రాజేంద్రనగర్,డిసెంబర్16(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లోని బుద్వేల్ రైల్వేస్టేషన్ కూడలిలో బస్సులు నిలుపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి అన్నారు.సోమవారం ఈ మేరకు రాజేంద్రనగర్ డిపో మేనేజర్‌కు చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ రైల్వేస్టేషన్ కాలనీ కూడలిలో ప్రయాణికులకు షెల్టర్ ఏర్పాటుతో పాటు అన్ని బస్సులు ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బుద్వేల్ రైల్వేస్టేషన్ కాలనీ కూడలి వద్ద ఇటు హైదరాబాద్ వైపు వచ్చే బస్సులు,అటు శంషాబాద్ వెళ్లే ప్రయాణికులు ఎండకు,వానకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.కాటేదాన్ శ్రీ రాంకాలనీ,నేతాజీనగర్ ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నల్లుట్ల జగన్,వినయ్ రెడ్డి,మాగాని శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### నాలాలో పడి కొట్టుకపోయిన బాలుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు



కూకట్‌పల్లి,డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం) కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లో సమస్యలపై కమిషనర్ ఇలంబర్తి ని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఫతేనగర్ లో నెలకొని ఉన్న సమస్యలు ఫతేనగర్ ఫ్లైఓవర్, శివాలయం వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి, స్మశాన వాటికకు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ అతి త్వరలో ఫ్లైఓవర్, ఆర్యుబిని ప్రాంతాలను పరిశీలించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందిరా గాంధీపురంలో నాలాలో కొట్టుకుపోయి చనిపోయిన బాలుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. దానికి కమిషనర్ చట్ట పరంగా వాళ్లకు నష్టపరిహారం జిహెచ్ఎంసి ద్వారా అందే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు వారి వారి డివిజన్ సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు.



## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మదనాపురం, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మదనపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో జరిగే గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం జిపి కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని రెండవ పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బంది నీ తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారంగా వేతనాలు కేటగిరీల వారిగా వేతనాలను చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించి రిటర్మెంట్ బెనిఫిట్ ను 5,00000 చెల్లించాలని ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ లు 12790 ఉన్నాయని ఇందులో 60 వేల మంది పనిచేస్తున్నారని జీపీ ఉద్యోగులు గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్లు డంపింగ్ యార్డ్ హరితహారం పల్లె పకృతి వనం వైకుంఠ దామం డ్రైవర్లుగా ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రభుత్వ పనిలో వారధిగా పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో శ్రీను,రాజు,ఉషనయ్య,దస్తగిరి, ఎస్ శ్రీనివాసులు, రాములు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీకోటిలింగేశ్వరస్వామికి మార్గశిర మాసం అభిషేకాలు

కొత్తకోట, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్త దేవస్థానములో సోమవారం మార్గశిర మాసం సందర్భంగా శ్రీకోటి లింగేశ్వర స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం వైభవంగా జరిగింది. ఈరోజు శివుని జన్మనక్షత్రం ఆరుద్రనక్షత్రం కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శ్రీకోటిలింగేశ్వరస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసుకొన్నారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు.

## రాజేంద్రనగర్ పట్టణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు







క్రిస్మస్ స్టార్ వద్ద అప్పారెడ్డీ గూడెం భీమయ్య, మాధవి, స్నేహ, శశాంక్

### అప్పారెడ్డి గూడెం మాధవి

బుద్వేల్,డిసెంబరు16(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ వార్డు కమిటి మాజీ సభ్యురాలు అప్పా రెడ్డి గూడెం మాధవి రాజేంద్రనగర్ పట్టణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. చర్చిలలో జరిగే ప్రార్ధనలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. చర్చిల పరిసరాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చర్చిల ఆవరణలో వీధి దీపాలు వెలిగే టట్లు చూడాలన్నారు.

## రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీపీఆర్‌లో సమగ్ర కుటుంబ సర్వే

బుద్వేల్, డిసెంబరు16(ప్రఖాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐర్డీపీఆర్) క్యాంపస్ లో సోమవారం సమగ్ర కుటుంబ సర్వే ను చేపట్టారు. ఎన్ఐఆర్డీపీఆర్ అధికారులు సర్వే చేయడానికి క్యాంపస్ లోకి వస్తామని లేఖ ఇవ్వాలని కోరారని, గ్రేటర్ అధికారులు మాత్రం లేఖ ఇవ్వకుండ సర్వే చేయకుండ వదిలేశారని ఇటీవల ప్రచారం జరిగింది. గ్రేటర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాజేం ద్రనగర్ సర్కిల్ అధికారులు స్పందించి సోమవారం ఎన్ఐర్డీపీఆర్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి క్యాంపస్ లో ఉన్న 74 కుటుంబాలకు చెందిన వారి వివరాలను సమగ్ర కుటుంబ సర్వే లో చేర్చారు. ఇదే విషయాన్ని డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ వివరించారు.





ఎన్ఐఆర్డీ పీఆర్‌లో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరెటర్లు

## రాజేంద్రనగర్‌లో అయ్యప్ప స్వామీ పడి పూజ



రాజేంద్రనగర్‌లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు వై శ్రీదర్,తదితరులు

బుద్వేల్, డిసెంబరు16(ప్రభాత ఉదయం): బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు గుం జ బాబురావు నివాసంలో సోమవారం శ్రీ అయ్యప్ప స్వామీ పడి పూజ కార్యక్రమం భక్తీ శ్రద్దలతో నిర్వహించారు. గుంజ బాబురావు కుమారుడు జి.ఆశీష్ కన్నె స్వామీ మొదటి సారి మాల దరించిన నేపథ్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజలలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొని అయ్యప్ప స్వాములకు సన్మాణం చేశారు. పూజా కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇవేణుగోపాల్ స్వామీ, జి.సాహితీ, జి.స్వరూప, జి.ఆంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నాం

### సర్వే నిర్వహిస్తున్న అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించాలి.. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి,డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం) ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీలో తెలంగాణ ప్రభుతం అదేశాలమేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు పొందుపరచడం జరుగుతుందని అన్నారు. సొంత స్థలం ఉండి లేదా రేకుల ఇల్లు ఉన్న లబ్ధిదారులను ఎంపికచేసి వారు స్లాబు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపునుండి ఐదు లక్షల రూపాయల ఆర్థికసాయం అందించడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో పాండుగౌడ్, రామకృష్ణ, సత్యనారాయణ, ఎ.ఎం.సి కె.శ్రీనివాస్, సర్వేయర్లు ముస్తఫా, కుమార్, జయలక్ష్మి, సుమన్, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖేలోస్తావ్ 2.0 క్రికెట్ ఛాంపియన్స్ మోజర్ల ఉద్యాన కళాశాల






కొత్తకోట, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) వికారాబాద్ జిల్లా చేవెళ్లలో సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ డిసెంబర్ 13 నుండి నుంచి 15 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖేలోస్తవ్ 2.0 క్రీడా, 2024 పోటీలలో మోజర్లలోని ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని క్రికెట్ లో ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల క్రికెట్ టీములతో పోటీపడి ఛాంపియన్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా పదివేల ప్రైజ్ మనీ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ అందుకున్నారు. నాలుగో సంవత్సరం చదువుతున్న నేనావత్ నరేష్ కెప్టెన్ ఆధ్వర్యంలో క్రికెట్ టీం ఈ విజయం సాధించింది. మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడల ద్వారా స్నేహభావం పెరుగుతుందని, మానసిక ఉల్లాసం చదువుతుందని పేర్కొన్నారు. క్రీడలలో ఆడటం ద్వారా చిన్నతనం నుంచే టీమ్ స్పిరిట్ తో ముందుకు సాగాలని విద్యార్థులని కోరారు. విద్యార్థులు క్రీడలకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ విద్య, భాస్కర్, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ మహేష్, విద్యార్థులు, కళాశాల స్టాప్ పాల్గొన్నారు.





## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వహించొద్దని, నాణ్యతతో అందించాలని తహసీల్దార్ సాహెదాబేగం సూచించారు. కేటిదొడ్డి మండల నందిన్నె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. పౌష్టికాహార పదార్థాలతో పాటుగా వంటకాలను రుచికరంగా వండాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేశారు. తహసీల్దార్ వెంటా హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని ఇందిరమ్మ కమిటి మెంబర్లు అన్నారు. సోమవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ను ఇందిరమ్మ కమిటీ సభ్యులు పరిశీలించారు. అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకెళ్తోందని కమిటి మెంబర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యన్న, కమిటిమెంబర్లు ఆర్.ఉరుకుందు,యుగేంధర్ గౌడ్, శకంతుల కొండన్న, వీరేష్,ఆర్.వీరన్న, సవిత, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)విద్యాశాఖలో సేవలందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేయడం విచారకరమని, వారి సమ్మెకు తమ సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయా సంఘాల బాధ్యులు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్ష సోమవారంతో ఏడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో భాగంగా వారు మోకాళ్లపై కూర్చొని తమ నిరసన తెలియజేశారు. ఈ సమ్మెకు జేఏసి జిల్లా అధ్యక్షుడు ఉషనప్ప, ప్రధాన కార్యదర్శి గోపాల్, వివిధ ప్రధానోపాధ్యాయులు సమ్మెకు మద్దతు పలికారు. మీ యొక్క డిమాండ్స్ న్యాయమైనవని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామి మేరకు వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. అదే విధంగా కేజీబీవీ ల నుండి సిఆర్.టిలు, పీజీసీఆర్టీలు, మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా ఈ సమ్మెలో పాల్గొన్నారు.






## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు


గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ కొరకు 25 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ తొ పాటు అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 8722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## ఆశ వర్కర్ల బస్సు జాతాను జయప్రదం చేయండి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ. 18 వేల నిర్ణయించి అమలు చేయాలని, 2025 ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15వ తేదీ నుండి 31వ తేదీ వరకు బస్సుజాత నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత తెలిపారు. సోమవారం స్థానిక CITU జిల్లా కార్యాలయం వద్ద బస్సు జాతాకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆశాలకు వేతనం పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది కానీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తులు చేసినా ఇప్పటికి నిరంతరం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అందుకే ఆశా వర్కర్లను పోరాటానికి సంసిద్ధం చేయడం కోసం 2024 డిసెంబర్ 15వ తేదీ నుండి 31వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత



నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 31న వేలాది మందితో హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. బస్సు జాత ఈనెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు గద్వాల జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని జిల్లాలోని ఆశా వర్కర్లు అందరూ 23వ తేదీన జిల్లా కేంద్రానికి తరలివచ్చి బస్సు జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటస్వామి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కాంతమ్మ, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## కనుల పండువగా రథోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)ఆదిశిలావాసుడి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి మల్దకల్ మండలకేంద్రంలో వెలసిన ఆదిశిలాక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు పురవీధులలో ఊరేగించారు. అంతకుముందు ఆలయ ధర్మకర్త ప్రహ్లాద్ రావు, ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను ఉరేగింపు తీసుకవచ్చి రథోత్సవం పై ఉంచి ఆనవాయితీ ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం కార్యక్రమాని అర్ధ రాత్రి 12.15 గంట ప్రాంతంలో ప్రారంభమైన రథోత్సవం దేవాలయం నుంచి దశిమికట్ట వరకు వైభవంగా కొనసాగింది. తెల్లవారుజామున రథం తిరిగి యాదాస్థానానికి చేరుకున్నది. ఈ రథోత్సవ కార్యక్రమాని తిలకించడానికి ఉమ్మడి పాలమూరు జిల్లాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని, దాసంగాలు సమర్పించి రథోత్సవాన్ని తిలకించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో ఆదివారం ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

## మల్దకల్ జాతరలో దొంగల చేతివాటం

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం సోమవారం అర్ధరాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవ కార్యక్రమాని తిలకించడానికి లక్షకు పైగ భక్తులు తరలివచ్చారు. సందెట్లో సడే మియ్యా అంటూ ఆదివారం జరిగిన జాతర ఉత్సవాల్లో జేబు దొంగలు చేతివాటం ప్రదర్శించారు. జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలిరావడంతో రద్దీ నెలకొంది. దీంతో ఇదే అదునుగా గుర్తు తెలియని దుండగులు భక్తుల వద్ద నుంచి నగదు అపహరించగా, బాధితులు లబోదిబోమంటున్నారు. జాతర ఉత్సవాలకు తిలకించడానికి వచ్చిన అరగిద్ద గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జేబు నుండి జేబు దొంగలు పర్సు కొట్టేయడంతో రూ.3,000 తో పాటు విలువైన ఎటిఎం, ఆదార్ కార్డు, ఇతర కార్డులు పోగొట్టుకున్నాడు. అదే విధంవా విద్యుత్ లైన్మెన్ ఉద్యోగి మెడలో నుంచి తులం బంగారు గొలుసును జేబు దొంగలు తస్కరించడంతో బాధితుడు లబోదిబోమన్నాడు. దీంతోపాటు అనేక మంది భక్తులు జేబులకు చిల్లులు పడ్డినట్లు తెలిసింది.



## అనాధ ఆశ్రమానికి చేయూతనిచ్చిన పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్

శంషాబాద్,డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) హైదరాబాద్ నగరంలోని దిల్ సుఖ్ నగర్ లో నిర్వహిస్తున్న అనాధ ఆశ్రమ నిర్వాహణ కోసం తన వంతు సహాయంగా 32 వేల రూపాయలను విరాళంగా అందజేసినట్లు శంషాబాద్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆ సంస్థ నిర్వాహకుడు కోగంటి నరసింహ కు ఈ మొత్తాన్ని సోమవారం అందజేసినట్లు ఆయన తెలిపారు. దాదాపు 200 మంది అనాధ బాలబాలికలకు ఆశ్రమం కల్పిస్తున్న వారిని ఆయన అభినందించారు . ఆశ్రమ నిర్వహణ కోసం తన వంతు సహకారం అందజేశానని భవిష్యత్తులో కూడా తాను అండగా ఉంటానని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే మున్సిపాలిటీ ఏర్పాట్లు చేయాలి

**భారతీయ జనతా పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి-**

**మున్సిపాలిటి ఏర్పాటుపై తొందర ఎందుకు...?**

**దేవాదాయ శాఖ షాపింగ్ కాంప్లెక్స్ ను వెంటనే ప్రారంభించాలి**

**దేవరకద్రకు మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూలు అనువైన స్థలంలో ఏర్పాటు చేయాలి**



దేవరకద్ర, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా ప్రకటించే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన దేవరకద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీ ఏర్పాటుకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని కాకపోతే అభివృద్ధి పరంగా ఉపాధి పరంగా ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించిన తర్వాత మున్సిపాలిటీ ప్రకటిస్తే బాగుంటుందన్నారు. ఇప్పటికే ఆరోఓబీ ఏర్పాటుతో గేటు మూత మూత వల్ల చాలా వ్యాపారాలు దెబ్బతిన్నాయన్నారు. కనీస సర్వీస్ రోడ్లు లేవు, బడ్జెట్ ఉన్న పనులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు.బస్టాండ్ లోపలికి బస్ లు వెళ్ళని పరిస్థితి ఉందన్నారు.ఆలోచన లేని ప్రణాళికల వల్ల అభివృద్ధి పరంగా ఆగిపోయమన్నారు. ఉపాధి పరంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయం సేకరించాలి, లాభ- నష్టంలు వారికి వివరించాలన్నారు.మున్సిపాలిటీ ఏర్పాటయితే ఐదు గ్రామాలకు ఉపాధి హామీ పనులు నిలిచిపోతాయి, వ్యాపారులు స్థానిక ప్రజల నుంచి ట్యాక్సీలు, వేగంగా పెరుగుతాయి.. రియల్ ఎస్టేట్ పరంగా సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతా యన్నారు.సరైన ప్రణాళికలు, ప్రజలకు ఉపాధి రూపొందించిన అనంతరం మున్సిపాలిటీ ఏర్పాటును చేస్తే బాగుంటుందన్నారు. దేవరకద్ర ప్రజల ఆరాధ్య దైవం వీరప్పయ్య స్వామి వద్ద రాజకీయలు తగవన్నారు. అలయ అభివృద్ధి, ప్రజల ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన 54 షాప్ లతో కూడిన కాంప్లెక్స్ పనులు పూర్తి అయిన ప్రారంభిస్తాలేరన్నారు. రెండేళ్లలో పూర్తి చేయ వల సిన పనులు వారి వ్యక్తిగత కారణా లవల్లనాలుగేళ్లు చేశారన్నారు. పనులు పూర్తయి సంవత్సరమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ ను ఓపెన్ చేయకపోవడం వల్ల కిరాయిల రూపంలో దేవాదాయ శాఖకు రావలసిన అనగా 54 షాపులకు గాను సంవత్సరంకు గాను (12 లక్షల 96 వేలు) నష్టం వాటిల్లిందన్నారు.ప్రజలకి మంచి జరిగేది చేయాలి.డబ్బుల కోసమే అయితే సొంత వ్యాపారం చేసుకోవాలి. ప్రజల సేవ కోసమే రాజకీయాలోకి రావాలి. పనులు పూర్తయి సంవత్సరం అవుతున్న కేవలం ఇగో, వ్యక్తిగత కక్ష ల ఎండోమెంట్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించకపోవడం దారుణమన్నారు.రెండేళ్ల లో పూర్తి చేయవలసిన పనులు వారి వ్యక్తిగత కారణాలవల్ల నాలుగేళ్లు చేశారు. పనుల పూర్తి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత ఎమ్మెల్యే, పనులు పూర్తి అయిన ప్రారంభించని ప్రస్తుతం ఎమ్మెల్యే ఇద్దరు కలిపి రెండు సంవత్సరాలకు గాను 25లక్షల 92వేలను గుడికి చెల్లించాలన్నారు. దేవరకద్ర సమీకృత గురుకుల (ఇంటిగ్రేటెడ్ స్కూల్) 100 నుంచి 120 కోట్ల తో... అన్ని వసతులు ఉన్న దేవరకద్ర, చిన్న చింతకుంట వంటి హెడ్ క్వార్టర్ లో కాకుండా కనీస రవాణా మార్గం లేని ప్రాంతంలో (ఎమ్మెల్యే సొంత గ్రామంలో) ఏర్పాటు చేయడం ఎంత వరకు సబాబు...? 2000- 2500 వరకు పిల్లలు ఉండే పాఠశాలను, కెమికల్ ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేస్తే పిల్లల, పాఠశాల సిబ్బంది ప్రాణాలతో చెలగాటం అడినట్లే... ఈ విషయంపై పునరాలోచించాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.